శ్రీరస్తు

భవానీ కవచమ్

(శ్రీ భవానీ త్రైలోక్య మోహన కవచం)

శుభమస్తు

- భావార్థముతో -



అవిఘ్నమస్తు

సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A.,
గౌతమీనగర్, 3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/

Kiron Type Institute

శ్రీ భవానీ కవచమ్ - భావార్థముతో -

(శ్రీ భవానీ త్రైలోక్య మోహన కవచమ్)

శ్రీ గణేశాయ నమః ॥

శ్రీ పార్వత్యువాచ:

01. భగవన్ సర్వమాఖ్యాతం మన్త్రం యన్త్రం శుభ ప్రదమ్।
భవాన్యాః కవచం బ్రూహి యద్యహం వల్లభా తవ॥

- - - === - - -

ఈశ్వర ఉవాచ:

02. గుహ్యాద్గుహ్యతరం గోప్యం భవాన్యాః సర్వకామదమ్।
కవచం మోహనం దేవి గురుభక్త్యా ప్రకాశితమ్॥

- - - === - - -

03. రాజ్యం దేయం చ సర్వస్వం కవచం న ప్రకాశయేత్।
గురు భక్తాయ దాతవ్యమన్యథా సిద్ధిదం నహి॥

- - - === - - -

04. ఓం అస్య శ్రీభవానీ కవచస్య సదాశివ ఋషిః, అనుష్టుప్ ఛన్దః, మమ సర్వకామనా సిద్ధయర్థే శ్రీ భవానీ త్రైలోక్య మోహన కవచ పాఠే వినియోగః॥

పద్మబీజాశిరః పాతు లలాటే పఞ్చమీపరా।
నేత్రే కామ ప్రదా పాతు ముఖం భువన సున్దరీ॥

సదాశివ ఋషి ప్రోక్తమై అనుష్టుప్ ఛందస్సులో కూర్చబడిన శ్రీ భవానీ త్రైలోక్య మోహన కవచమును, నా సకల కోరికలు నెరవేరుట కొరకై ప్రార్థిస్తున్నాను.

పద్మబీజా దేవి నా శిరస్సును, పంచమీ దేవి నా ఫాలభాగమును, కామప్రదాదేవి నా నేత్రములను భువనసుందరీ దేవి నా ముఖ భాగమును రక్షించుగాక.

- - - === - - -

05. నాసికాం నారసింహీ చ జిహ్వాం జ్వాలాముఖీ తథా।
శ్రోత్రే చ జగతాం ధాత్రీ కరౌ సా విన్ధ్యవాసినీ॥

నరసింహ స్వరూపమైన నారసింహీ దేవి నా నాసిక భాగమును, జ్వాలాముఖీ దేవి నా జిహ్వాభాగమును, జగద్ధాత్రి నా కర్ణములను, వింధ్యవాసినీ దేవి నా హస్తములను రక్షించుగాక.

- - - === - - -

06. స్తనౌ చ కామకామా చ పాతు దేవీ సదాశుచిః।
ఉదరం మోహదమనీ కణ్డలీ నాభమణ్డలమ్॥

కామరూ(పీ)పా దేవి నా స్తన భాగమును, మోహదమని నా ఉదర భాగమును, కుండలీ దేవి నా నాభి మండలమును రక్షించుగాక.

- - - === - - -

07. పార్శ్వం పృష్ఠకటీ గుహ్యస్థాననివాసినీ।
ఊరూ మే హిఙ్గులా చైవ జానునీ కమలా తథా॥

నాలో రహస్యముగా కొలువై వున్న దేవి నా పార్శ్వ, వెనుక భాగమును, ఊరు భాగములను హింగులా దేవి, జానువులను కమలాదేవి రక్షించుగాక.

- - - === - - -

08. పాదౌ విఘ్నవినాశా చ అఙ్గులీః పృథివీ తథా।
రక్ష-రక్ష మహామాయే పద్మే పద్మాలయే శివే॥

పాదములను విఘ్నవినాసినీ దేవి, పృధ్వీ మాత వేళ్ళను, మహా మాయా స్వరూపిణిగా పద్మములో కొలువై ఉండే ఈశ్వరుని దేవేరి నన్ను అన్ని దిక్కుల నుండి రక్షించుగాక.

- - - === - - -

09. వాఞ్ఛితం పూరయిత్వా తు భవానీ పాతు సర్వదా।
య ఇదం కవచం దేవ్యా జానాతి సచ మన్త్రవిత్॥

మనను అన్ని విధములా రక్షించే ఈ మంత్రపూర్వ కవచమును నిత్యం పఠించి, శరీరమునకు ధరించినట్లయితే, భవానీ దేవి, అన్ని కష్టములనుండి రక్షించి ఎల్లప్పుడూ కాపాడుతుంది.

- - - === - - -

10. రాజద్వారే శ్మశానే చ భూతప్రేతోపచారికే।
బన్ధనే చ మహాదుఃఖే పఠేచ్ఛత్రుసమాగమే॥

రాజు ముంగిట నిలుచున్నా, శ్మశాన ప్రదేశములో ఉన్నా, భూతప్రేతములచే పరివేష్టించబడి ఉన్నా, బంధింపబడి మహా దుఃఖములలో ఉన్నా, ఈ కవచ స్మరణము, పఠనము అన్ని బాధలనుండి విముక్తి కలిగిస్తుంది.

- - - === - - -

11. స్మరణాత్కవచస్యాస్య నిర్భయో జాయతే నరః।
ప్రయోగముపచారస్య భవాన్యాః కర్తుమిచ్ఛతి॥

అత్యంత నిష్టగా మనసారా ఆర్తితో భవానీ దేవిని స్మరించిన వారికి, ఆ జనని సకల లాభములను ప్రసాదించి అనుగ్రహిస్తుంది.

- - - === - - -

12. కవచం ప్రపఠేదాదౌ తతః సిద్ధిమవాప్నుయాత్।
భూర్జపత్రే లిఖిత్వా తు కవచం యస్తుధారయేత్॥

ఈ కవచాన్ని నిత్యం పఠించి, ఇతరులకు బోధించినా, ఒక పత్రంపై కానీ, మరి దేనిమీదనైనా లిఖించి శరీరంపై ధరించినా, అణిమాద్యష్ట సిద్ధులతో పాటు జగదంబ అనుగ్రహం కూడా లభిస్తుంది.

- - - === - - -

13. దేహే చ యత్ర కుత్రాపి సర్వ సిద్ధిర్భవేన్నరః।
శస్త్రా స్త్రస్య భయం నైవ భూతాది భయనాశనమ్॥

ఆ విధంగా ఆచరించిన వారికి దుష్ట శక్తులవలన కానీ, అభిచారిక ప్రయోగముల వలన కానీ, ఆయుధముల వలన కానీ ఎటువంటి భయము ఉండదు.

- - - === - - -

14. గురు భక్తిం సమాసాద్య భవాన్యాస్తవనం కురు।
సహస్ర నామ పఠనే కవచం ప్రథమం గురు॥

అవకాశమున్నంత వరకు గురువునుండి ఉపదేశం పొంది, అవకాశం లేకపోతే గురువును మానసికంగా స్మరించుకుని, ఆయన నుండి ఉపదేశం పొందినట్లుగా భావించి, భవానీ సహస్రనామములతో పాటు ఈ స్తోత్రమును పఠించిన వారు శారీరకంగా, మానసికంగా కూడా వజ్రమంత ధృఢరూపులౌతారు.

\- - - === - - -

15. నన్దినే కథితం దేవి తవాగ్రే చ ప్రకాశితమ్।
సాగన్తా జాయతే దేవి నాన్యథా గిరినన్దిని॥

ఈశ్వరుని నంది ద్వారా ఈ సమస్త విశ్వమునకు తెలియబరచబడిన భవానీ త్రైలోక్య మోహన కవచ పఠనం గిరిరాజ పుత్రిక అయిన పార్వతీ దేవిని మిక్కిలి సంతోషపరచి ఆవిడ అనుగ్రహాన్ని సిద్ధింపజేస్తుంది.

\- - - === - - -

16. ఇదం కవచమజ్ఞాత్వా భవానీం స్తౌతియో నరః।
కల్ప కోటి శతేనాపి నభవేత్సిద్ధిదాయినీ॥

ఈ కవచమును నేర్చుకుని శ్రద్ధాభక్తులతో నిత్యం పఠించే వారికి, వారు ఎన్ని కష్టములలో ఉన్నా, భవానీ దేవి వారికి ఆ కష్టాలను అవలీలగా ఎదుర్కోవటానికి అమితమైన శక్తులను ప్రసాదిస్తుంది.

\- - - === - - -

\- - ఇతి శ్రీ భవానీ త్రైలోక్య మోహన కవచం సంపూర్ణమ్ - -

\- - - === - - -

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

Kiron Type Institute

